# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 22, ఫిబ్రవరి 2026




ఈస్గాం శివమల్లన్న దేవాలయ

## హుండీ ఆదాయం రూ. 6.12 లక్షలు

కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్గాం శివ మల్లన్న స్వామి దేవాలయ హుండీ ఆదాయం రూ. 6,12,694 వచ్చినట్లు కార్య నిర్వహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. మహాశివరాత్రి జాతరకు సంబంధించిన భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను శనివారం దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదిలాబాద్ డివిజన్ పరిశీలకులు రంగు రవికిషన్ పర్యవేక్షణలో దేవాలయం మండపం నందు లెక్కింపు చేపట్టగా హుండీల ద్వారా నగదు 6,12,694 రూపాయలు ఆదాయము వచ్చినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, సిబ్బందితో పాటు భక్తులు, వాసవి సేవాదళ్ సభ్యులు, అరుణోదయ విద్యాలయం కాగజ్‌నగర్ విద్యార్థులు సేవలను అందించారని తెలిపారు. లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇస్గాం ఎస్సై కళ్యాణ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

★ కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్, ప్రభాత వార్త:



జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, పలు శాఖల జిల్లా, మండల అధికారులతో కలిసి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగియనున్నందున పనులను వేగవంతం చేయాలని, పూర్తన పనుల బిల్లుల ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, సమన్వ యంతో పని చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, అవసరమైన మరమ్మతు చర్యలు చేపట్టాలని తెలిపారు. లింగాపూర్, మిగతా 2లో..




## గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు

* ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బిఎం వినోద్ కుమార్

నిర్మల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తిసుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి ఎం వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం నుంచి వివిధ గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీని రూపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే కమిటీ, నిర్మల్ జిల్లాలో పర్యటించిందని తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులకు ఏ విధమైన పాలసీలు రూపొందించాలన్న విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలుసుకునేందుకు గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబాలతో వివరాలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు అధికంగా ఉన్నాయని, గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు ఆయా దేశాల చట్టాలు, కార్మిక చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. లైసెన్సులు కలిగిన ఏజెన్సీల ద్వారానే కార్మికులు విదేశాలకు వెళ్లేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున టామ్ కామ్ ద్వారా కార్మికులకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని, దీనిపై గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాలలో సమస్యల్లో చిక్కుకున్న కార్మికులకు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జిల్లాలో వినూత్నంగా గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు మిగతా 2లో..

## తెలంగాణ పోలీస్ సెపక్ తక్రా క్రీడలో రన్నర్‌అప్‌గా నిలిచిన కాళేశ్వరం జోన్

✪ ముగ్గురు ఆసిఫాబాద్ పోలీసులకు రజత పథకాలు

✪ జాతీయ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌కు ఎ.ఆర్ కానిస్టేబుల్ గోపి ఎంపిక

✪ అభినందించిన జిల్లా ఎస్పీ నితికాపంత్





కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో గచ్చిబౌలి మైదానంలో జరుగుతున్న నాల్గవ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో సెపక్ తక్రా ఆట విభాగంలో కాళేశ్వరం జోన్ రన్నర్‌అప్‌గా నిలిచి రజత పతకాలను సాధించారు. ఈ విజయంతో ఆసిఫాబాద్ జిల్లా నుండి పాల్గొన్న ముగ్గురు ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన పోలీస్ సిబ్బంది పొట్ట గోపి(కెప్టెన్) (పిసి 820) , కిరణ్ కుమార్ (పిసి 888), రాజేష్ (పిసి 709) రజత పతకాలను అందుకుని జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. అదే విధంగా కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎ.ఆర్ పి.సి సువార్త మహిళల బాడ్మింటన్ డబుల్స్( ఓపెన్ ) లో సిల్వర్ మెడల్ సాధించారు. కెప్టెన్ గా వ్యవహరించిన గోపి ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు కేరళలో నిర్వహించనున్న 74వ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ మిగతా 2లో..

# గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో గల్ఫ్ కార్మికుల సహాయార్థం హెల్ప్ లైన్ నంబరు 9398421883 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న పలువురు కార్మికులను కలెక్టర్ చొరవతో సురక్షి తంగా స్వదేశానికి రప్పించగలిగినట్టు వివరించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, సంబంధించిన వివిధ శాఖలు సమన్వయంతో పని చేస్తూ కృషి చేస్తున్నాయని తెలిపారు. ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ బృందాన్ని, అధికారులని పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సిర్పూర్ (యూ), తిర్యాణి మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇంజినీరింగ్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి సాధించాలని, ఇంకా ప్రారంభం కాని ఇండ్ల పనులను లబ్దిదారులతో మాట్లాడి త్వరగా ప్రారంభించాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా చేపట్టిన పనుల పురోగతి పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ సెపక్ తక్రా క్రీడలో రన్నర్‌అప్‌గా నిలిచిన కాళేశ్వరం జోన్

(మొదటిపేజీ తరువాయి)

విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తూ క్రీడల్లో ఇలాంటి విజయాలు సాధించడం ప్రశంసనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బంది క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు.

# గౌరవ వేతన పెంపుపై గ్రామ ప్రజాప్రతినిధుల మొర

## - ఎంపీడీవోకు విన్నపం



**దస్తురాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. పంచాయతీ రాజ్ చట్టం, విధులు, బాధ్యతలు, పారిశుధ్యం, తీర్మానాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినందుకు ఎంపీడీవో అరుణకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో గ్రామ అభివృద్ధికి శ్రమిస్తున్న తమకు గౌరవ వేతనం కింద ఉపసర్పంచులకు రూ. 5,000, వార్డు సభ్యులకు రూ. 3,000 చెల్లించి ప్రభుత్వం గౌరవించాలని కోరుతూ విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# దొంగ పైపుల విక్రయం: నిందితుడితో పాటు స్క్రాప్ వ్యాపారి అరెస్ట్



**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** బోర్‌వెల్ పైపులను దొంగిలించిన వ్యక్తితో పాటు, ఆ వస్తువులను కొనుగోలు చేసిన స్క్రాప్ దుకాణ యజమానిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపారు. దిగ్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అందే స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గత నెలలో పాడైన బోర్‌వెల్ నుండి తీసిన పది పైపులను కొరెల్లి రామకృష్ణ ఇంటి స్థలంలో ఉంచగా, అందులో ఆరు పైపులను అతను దొంగిలించాడు. వాటిలో నాలుగు పైపులను ఇచ్చోడలోని షేక్ ముజాహిద్ అనే స్క్రాప్ వ్యాపారికి విక్రయించాడు. దొంగిలించిన వస్తువులని తెలిసినా కొనుగోలు చేసినందుకు ముజాహిద్‌ను, దొంగతనానికి పాల్పడిన రామకృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. దొంగిలించిన వస్తువుల విలువ సుమారు రూ. 3,000 ఉంటుందని, దొంగ వస్తువులు కొనుగోలు చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెమోరియల్ సర్వీస్ సొసైటీ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టరన కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధర్వంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షలో ఎంపికైన క్యటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణా ,భోజనం సదుపాయం కల్పించి ఈ రోజు 10మందికి ఆపరేషన్ కోసం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించినట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆపరేషన్ చేయించికొని లబ్ధి పొందిన వారు మరి కొంతమందినీ ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపి, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



భోజన ప్యాకెట్లను అందజేస్తున్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్



# విద్యుత్ ట్రాన్స్‌ఫారం ధ్వంసం

## - రాగి తీగలు చోరీ

**తాండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని నీలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాదారం పోచమ్మ ఆలయం ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫారం ను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి రాగి తీగలు చోరికి పాల్పడ్డారు. నీలాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీ, పుల్లాయి గూడ, తదితర కాలనీలకు మంచినీటి సరఫరా చేసేందుకు పంపు ఆపరేటర్ వచ్చి చూశారు. కరెంటు లేకపోవడంతో ట్రాన్స్ ఫారం దగ్గరికి వెళ్లి చూడగా ట్రాన్స్ ఫారం ధ్వంసం చేసి కింద పడి ఉంది. పంపు ఆపరేటర్ వెంటనే స్థానిక సర్పంచ్ పోలవేణి తిరుపతికి సమాచారం అందించారు. సర్పంచ్ తిరుపతి విద్యుత్ శాఖ మండల ఏఐ జాన్‌కు సమాచారం అందించారు. నీలాయపల్లి సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ సతీష్, మాదారం సర్పంచ్ కుశ్నపల్లి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ కాపర్తి సుభాష్, ఏఈ జాన్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ట్రాన్స్ ఫార్మర్ నుంచి గ్రామ పంచాయతీ మొత్తానికి మంచినీటి సరఫరా అవుతుందని కొత్త ట్రాన్స్ ఫారం వచ్చే వరకు తమకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఏఈని సర్పంచ్ కోరారు. విద్యుత్ ట్రాన్స్ ఫారం చోరీ విషయమై విద్యుత్ శాఖ ఏఈ తో కలిసి మాదారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని సర్పంచ్ తెలిపారు.

# సీఎం కప్ 2025లో కాగజ్‌నగర్ ముత్తు బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులు కాంస్య పతకాలు

**కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సీఎం కప్ 2025 పోటీలలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ముత్తు బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులు సీఎం కప్-2025 (2వ ఎడిషన్) పోటీల్లో ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు సాధించినట్లు కుమ్రం భీం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి మధురై శేఖర్, అధ్యక్షుడు వి. మధులు తెలిపారు. 52-54 కేజీల విభాగంలో యేశ్వంత్ కాంస్య పతకం గెలుచుకోగా, 46-48 కేజీల విభాగంలో హర్షిత కాంస్య పతకం సాధించించినట్లు తెలిపారు. అలాగే 44-46 కేజీల విభాగంలో శ్రేష్ఠ కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకుందన్నారు. బాక్సింగ్ క్లబ్ క్రీడాకారుల విజయంతో కాగజ్‌నగర్ పట్టణంలో ఆనంద వాతావరణం నెలకొంది. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా తమ ప్రతిభను చాటుకున్న ఈ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు. అలాగే కోచ్‌లు సాయి, శివ, వంశీ క్రీడాకారులను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసి, మరింత కృషితో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని సూచించారు.

# కౌన్సిలర్ స్నేహలతపై అనర్హత వేటు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్పు ధిక్కరించి ఓటింగ్ చేసినందుకు 13వ వార్డు కౌన్సిలర్ స్నేహలతపై చర్యలు తీసుకున్నట్లు ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్ శనివారం తెలిపారు. పురపాలక సంఘం ప్రత్యేక అధికారి, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేషరావు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు కౌన్సిలర్ ఇచ్చిన వివరణను పరిశీలించి విప్ ధిక్కరణ నిజమని తేల్చినట్లు వెల్లడించారు. తెలంగాణ పురపాలక చట్టం2019 ప్రకారం పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు ఆమెను కౌన్సిలర్ పదవి నుంచి అనర్హురాలిగా ప్రకటిస్తూ 13వ వార్డు సభ్యత్వం రద్దు చేసినట్లు కమీషనర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బి ఫారం తీసుకోని 13వ వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నికల్లో గెలిచి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# హనుమాన్ దీక్షలు ప్రారంభం



**ఆసిఫాబాద్, ప్రభాతవార్త:** కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు వోజ్జల శిరీష్ శర్మ ఆధ్వర్యంలో శనివారం భక్తులు హనుమాన్ దీక్షను తీసుకున్నారు. ఏప్రిల్ 2న జరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 40 మంది హనుమాన్ భక్తులు మండల దీక్షను స్వీకరించారు. దీంతో ఆలయ ప్రాంగణం జైశ్రీరామ్ అంటూ మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కేస్లాపూర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ సమైక్య కార్యాలయానికి భూమి పూజ

**లింగాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

లింగాపూర్ మండలం చోర్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అలీగూడ గ్రామంలో గ్రామ మహిళా సమైక్య కార్యాలయం నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు సుశీల మాట్లాడుతూ,మహిళ సంఘాల ద్వారా మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి పరచుటకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు కేవలం సంఘానికి పరిమితం కాకుండా వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మన గ్రామ సంఘాలకు మంజూరైనటువంటి గ్రామ సంఘ భవనాలను నిర్మించి సంఘ సభ్యుల సమావేశాలకు మహిళలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పరుచుటకు ఉపయోగపడుతుంది,అని తెలిపారు. మహిళ సంఘ సభ్యుల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడగగా గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి మార్సకోల అనుసయజుగాదిరావు. ఉపసర్పంచ్ శ్రీ ఆత్రం నిలకంట.మాజీ సర్పంచ్ మర్సు కోల మనోహర్, గెడం సుశీల, గ్రామపంచాయతీ కార్యదర్శి మండండి రాం సాగర్, గ్రామ పటేల్ కనక చంత్రుషావ్. అడా జానూ, మార్సకోల అంబరావ్, ఊయక కిసాన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**ఆసిఫాబాద్, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను పురస్కరించుకొని తెలుగు విభాగం అధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శారద మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లికి ఎంత విలువ ఇస్తారో మాతృభాషకు కూడా అంతే గౌరవాన్ని ఇస్తూ మన దేశ భాషలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారుల విజయాలు స్ఫూర్తిదాయకం

**- రాథోడ్ రమేష్**

మందమర్రి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

దివ్యాంగ చిన్నారులు సాధిస్తున్న విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చేవని, వారి ప్రతిభకు నిదర్శనమని మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్ పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, దోమలగూడలో ఫిబ్రవరి నెల 17వ తేదీన నిర్వహించిన రాష్ట్ర స్థాయి దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలలో పాల్గొన్న మందమర్రికి చెందిన విద్యార్థి పి. వర్ణదేశ్ విశేష ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించేందుకు మందమర్రి భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్ మాట్లాడుతూ, శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయమని అన్నారు. క్రీడలు దివ్యాంగ చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఇటువంటి రాష్ట్ర స్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రన్నింగ్, క్యారం బోర్డ్ తదితర క్రీడా పోటీలలో గెలుపొందిన, పాల్గొన్న దివ్యాంగ చిన్నారులకు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్, లలిత, రవి, మంజుల, రజిత, ప్రత్యేక ఉపాధ్యాయులు ఐఈఆర్‌పీలు సరిత, శంకర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకుంటున్న విజేతలు



గడువు పొడిగించాలని తహసీల్దార్‌కు వినతి ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## పత్తి సేకరణ గడువు పొడిగించాలి

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

పత్తి సేకరణ గడువును వచ్చే నెల 20వ తేదీ వరకు పొడిగించాలని కోరుతూ మండల బిఆర్ఎస్ నాయకులు శనివారం మండల తహసీల్దార్ వెంకటేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నజీమ్ హుస్సేన్, మాజీ ఉప సర్పంచ్ జాబరి భాస్కర్ మాట్లాడుతూ.. సిసిఐ ఫిబ్రవరి 20తో కొనుగోళ్లు నిలిపివేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు ఇంకా 50 శాతం పత్తి తీయాల్సి ఉందని, గడువు ముగిస్తే బహిరంగ మార్కెట్లో ధరలు పడిపోయి దళారుల చేతుల్లో రైతులు మోసపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి మార్చి 20వ తేదీ వరకు గడువు పెంచాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోకె శ్రీనివాస్, గోలెం రాజన్న, రత్నం పాపయ్య, రౌతు తోగయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనం ప్లేట్లను అందజేస్తున్న దృశ్యం

## భోజనం ప్లేట్లు విరాళం

జన్నారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పేరెంట్ నస్పూరి తిరుపతి సత్యవతి దంపతులు మధ్యాహ్న భోజనం కొరకై విద్యార్థుల కోసం ఐదు వేల రూపాయల విలువగల 60 భోజనం ప్లేట్లను విరాళంగా అందజేశారు. శనివారం నాడు ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ చేతుల మీదుగా భోజనం ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు నస్పూరి తిరుపతి సత్యవతి దంపతులను గ్రామ సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పోతుగంటి స్వప్న, ప్రధానోపాధ్యాయులు లావుడ్య సుధాకర్ నాయక్, వార్డు మెంబర్లు నల్లాల తిరుపతి, నాగలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను తప్పకుండా బడికి పంపించాలి

జన్నారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

తల్లిదండ్రులు బడిఈడు పిల్లలను తప్పకుండా బడికి పంపించాలని లోతొర్రే సర్పంచ్ బోడ శంకర్ అన్నారు. శనివారం నాడు లో తొర్రే గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌కి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్కూల్ పిల్లల్ని టైం ప్రకారం స్కూల్ కి పంపించాలని, అలాగే స్కూల్ సమయంలో పిల్లలు స్కూల్ నుంచి బయటకు రావద్దని, పిల్లలను రెగ్యులర్గా ఉదయం 9 గంటల వరకు స్కూలుకు పంపించాలని పేరెంట్స్ కి సూచించారు. అదేవిధంగా స్కూల్ పిల్లలకు ఫర్నిచర్, స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని స్కూల్ టీచర్స్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ మండాడి నానేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రమేష్ ,స్కూల్ చైర్మన్ యమునా జ్యోతిరం, స్కూల్ టీచర్స్ స్పందన, కుమారస్వామి, శేఖర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న దృశ్యం

## కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం

జన్నారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

తెలంగాణ వ్యాప్తంగా 102 అంబులెన్స్ ద్వారా అత్యుత్తమ సేవలను అందించినందుకు 102 పైలెట్ కొట్టె రవికుమార్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా స్టార్ పైలెట్ అవార్డును అందుకున్నారు. అలాగే 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ చుంచు తిరుపతి కూడా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ కొండలరావు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 102 అంబులెన్స్ ద్వారా అత్యుత్తమ సేవలను అందించడంలో మంచిర్యాల జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. అనంతరం పురస్కారాలు అందుకున్న పైలెట్ కొట్టే రవికుమార్, మెడికల్ టెక్నీషియన్ చుంచు తిరుపతి లను వారు అభినందనలు తెలిపారు.



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్ఐ భీమ్ రావు

దస్తురాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని రేవోజీపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ భీమ్ రావు మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని సూచించారు. సైబర్ మోసగాళ్లు రకరకాల ఆశలు చూపి ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల మహేష్, ఉపసర్పంచ్ నూగురి కిషోర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

జన్నారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పాత అనుమతితో ఇసుక తరలిస్తున్న లారీని అటవిశాఖ అధికారులు పట్టుకుని సీజ్ చేసినట్లు ఇందన్‌పల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల వైపు నుంచి ఉట్నూర్ వైపు వెళ్తున్న టీఎస్ 04 యూబీ 8546 నెంబర్ గల లారీని ఇందన్‌పల్లి చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది. తనిఖీ చేశారు. వారు చూపించిన అనుమతి పత్రం ఒక విధంగా, క్యూఆర్ కోడ్ ద్వారా పరిశీలించగా మరో విధంగా కనిపించడంతో అనుమానంతో మైనింగ్ అధికారులను సంప్రదించినట్లు తెలిపారు. లారీ తీసుకువచ్చిన క్వారీ నుంచి ప్రస్తుతం ఇసుక తోడటం లేదని మైనింగ్ అధికారులు తెలిపినట్లు రేంజ్ అధికారి తెలిపారు. క్యూఆర్ కోడ్‌లో ఈనెల 3వ తేదిన అనుమతి ఇచ్చినట్లు ఉందన్నారు. దీంతో లారీని సీజ్ చేసి రేంజ్ కార్యాలయంలో పెట్టామన్నారు. ఇక నుంచి వే బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నేడు ఓపెన్ స్కూల్ విద్యార్థులకు బేస్‌లైన్ పరీక్షలు

నస్పూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ బేస్‌లైన్ పరీక్షలు నేడు నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్‌వి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రేగళ్ల ఉపేందర్ తెలిపారు. ఆదివారం నస్పూర్‌లో గల ఎస్ఆర్‌వి ఓపెన్ స్కూల్‌లో చదువుతున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4:30 గంటల వరకు కొనసాగుతాయి. మొత్తం ఐదు సబ్జెక్టులలో పరీక్షలు ఉంటాయి. ఇందులో రెండు భాషలు ఉంటాయి. మూడు నాన్‌లాంగ్వేజ్ సబ్జెక్టులు ఉంటాయి. ప్రతి సబ్జెక్టుకు 45 నిమిషాల సమయం కేటాయించారు. పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో జరుగుతాయి. స్కూల్ ద్వారా అందించే గూగుల్ లింక్ ద్వారా విద్యార్థులు పరీక్ష పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తమ వెంట స్మార్ట్ మొబైల్ ఫోన్ తీసుకుని స్కూల్‌కు హాజరు కావాలని అన్నారు. ఈ బేస్‌లైన్ పరీక్షలకు ప్రతి విద్యార్థి హాజరుకావడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

# సైన్స్ నే సమాజ పురోగతికి ఇంధనం లాంటిది

## - విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్

**కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

టెక్నాలజీ విద్యార్థులు సైన్స్ తో సహవాసం చేస్తున్నా గానీ సైంటిఫిక్ టెంపర్ ఉండటం లేదని, మనిషి విశ్వాంతరాల్లోకి ప్రయాణిస్తున్న మూఢ నమ్మకాలు కూడా వెంటనే ప్రయాణిస్తున్నాయని వీటిని వీడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని విజ్ఞాన దర్శిని ఫౌండేషన్ రమేష్ అన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో యాత్ర చేరడంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వసుంధర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గూడాల్లోకి వెలుగులు విజ్ఞానమే తెచ్చింది. ఐటీ బాబాలు, తయాత్తులు, నిమ్మకాయలు మనిషి ధైర్యాన్ని ఆపలేవని, అపనమ్మకాలు వీడి చదువుతో జ్ఞానవంతులు కావాలని ఆయన యువతకు పిలుపు నిచ్చారు. యాత్ర టీం లీడర్ జయరాజు మాట్లాడుతూ ప్రకృతే సకల జీవకోటికి ఆధారం. ప్రకృతిని రక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యం లేకపోతే బతుకు కష్టమని ప్రకృతి కవి, ప్రజాకవి జయరాజు అన్నారు. అడవులు, కొండలు, గుట్టలు మన నేస్తాలు, మనిషి అవసరాలకు వాటిని ధ్వంసం చేయడం అన్యాయం. మైనింగ్ పేరుతో గుట్టలు కొండలు తవ్వడం నేరం. ఆ నేరాన్ని అడ్డుకోవాలి. ప్రకృతి రక్షించే బాధ్యత నేటి తరందని అన్నారు. ఈ ప్రకృతి రక్షణకు నడుంకట్టాలని నా వంతు ప్రయత్నంగా 113 స్టోరీలతో అవని అనే పుస్తకం రాసాని అందరూ చదవాలని అన్నారు. అంతే కాకుండా గత ఐదు ఏండ్లుగా ప్లాస్టిక్ లేని తెలంగాణకోసం ఒక బాటిల్, ఒక ప్లేట్, ఒక బ్యాగ్ తో ప్లాస్టిక్ వాడకుండా జీవిస్తున్నానన్నారు. యాత్ర కోఆర్డినేటర్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ మహనీయులు సైంటిఫిక్ టెంపర్ తో బతికారు కాబట్టే ప్రజల కోసం పనిచేశారని అన్నారు. రాజ్యాంగ శాస్త్రీయ దృక్పథంను అమలు చేయాలని, దాన్ని రక్షించుకోవాలని అన్నారు. కాలేజ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాజం కోసం, ప్రకృతి వైజ్ఞానిక యాత్ర బృందం చెప్పిన విషయాలు పాటిస్తే మనం ఎంతో గొప్ప వ్యక్తులుగా అవుతారని అన్నారు. అమ్మ అవయవ దాన సంస్థ ఫౌండర్ ఈశ్వర లింగం అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆదం రాజు, అలీ లు, మధు, శోభారాణి, భాగ్యమ్మ, జన విజ్ఞాన వేదిక రవి, సింగర్ జాని. వస్తుదిరా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ నిరత్కర్ లెక్చరర్స్ చంద్రకళ శ్రీకాంత్ జ్యోతి మనోజ్ రాయి. వివేకానంద డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్, ప్రిన్సిపాల్ వ్యవసాయ కార్మిక సంఘం ముంజం ఆనంద్ కుమార్ విజ్ఞత దర్శిని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నాయకులు మస్క నాగేష్ దుత్త రమేష్. తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్


మేజర్ పైప్ లైన్ మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

## మేజర్ మరమ్మతులు వేగవంతం..

**- వారం రోజుల్లో పూర్తి చేసే లక్ష్యం - ట్యాంకర్ల ద్వారా తాత్కాలిక నీటి సరఫరా**

**- ప్రజలు సహకరించాలని మున్సిపల్ అధికారుల విజ్ఞప్తి**

**మందమర్రి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణంలోని విలేజ్ రామకృష్ణాపూర్, భాగ్యనగర్ కాలనీ, స్టేషన్ రోడ్, ఆర్.కె.1, సుభాష్ నగర్ ప్రాంతాలలో మేజర్ పైప్‌లైన్ లీకేజీల కారణంగా మంచినీటి సరఫరా తీవ్రంగా ప్రభావితమైంది. పైప్‌లైన్ దెబ్బతినడంతో దాదాపు 15 రోజులుగా ఈ ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, దెబ్బతిన్న పైప్‌లైన్ మరమ్మత్తు పనులు యం. సుమతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పర్యవేక్షణలో వేగంగా కొనసాగుతున్నాయి. మరో వారం రోజుల్లో పనులు పూర్తయ్యే అవకాశముందని తెలిపారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రభావిత ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా నిర్వహించబడుతుందని అధికారులు వెల్లడించారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొంటూ, ప్రభావిత ప్రాంతాల ప్రజలు సహకరించి మున్సిపల్ సిబ్బందికి అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## యువ రైతులకు పెళ్లి కష్టాలు..

**- ప్రభుత్వం అండగా నిలవాలి: మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్**

**లక్ష్మణచాంద, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

వ్యవసాయంపై ఆధారపడిన యువకులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే యువ రైతులకు నేడు పెళ్లిళ్లు కావడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం చేసే యువకులకు పిల్లనివ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదని, ఈ పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో సాగు చేయడానికి ఎవరూ ఉండరని హెచ్చరించారు. కర్ణాటక ప్రభుత్వం తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా చొరవ చూపి, వ్యవసాయం చేసే యువకులకు వివాహ సమయంలో పది లక్షల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ అందజేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశంపై ఏకతాటిపైకి వచ్చి యువ రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 23వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమం యధాతధం

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

**కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం కమిషనర్ బి. తిరుపతిని వైస్ చైర్పర్సన్ డా. కొత్తపల్లి అనిత డా. కొత్తపల్లి శ్రీనివాస్ దంపతులతో పాటు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు విద్యావతి,స్వాతి, స్వప్న, భాగ్యలక్ష్మి వనమల రాము, మహమ్మద్ వసీం, బాబురావు, పోచన్న, యూసుఫ్, మాణిక్యరావ్‌లు పాల్గొన్నారు.



### ఈ నెల 27 వరకు

## పత్తి కొనుగోలు విక్రయించాలి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ హైమద్**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

జిల్లాలోని రైతులు ఈ నెల 27వ తేది లోగా పత్తి కొనుగోలు విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ హైమద్ శనివారం తెలిపారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోళ్లను ఈ నెల 27వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, 202526 పత్తి సీజన్ పత్తిని రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకుని అందుబాటులో గల జిన్నింగ్ మిల్లులలో గడువులోగా విక్రయించుకోవాలని తెలిపారు. కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉంటే సిసిఐ హెల్ప్ డెస్క్ నెంబర్ 8332807008 లో సంప్రదించాలని తెలిపారు.

## ఈనెల 27 వరకు సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు

**తాండూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

ఈ నెల 27వ తేదీ వరకు జిన్నింగ్ మిల్లుల్లో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ ఒక ప్రకటన తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిర్ణయం ప్రకారం, 2025-26 పత్తి సీజన్ కు సంబంధించి ఎంఎస్పి కింద పత్తి కొనుగోలు నిర్వహించబడుతుందన్నారు. బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పత్తిని సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి అమ్ముకోవాలని ఆయన కోరారు.

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

జిల్లాలోని పత్తి రైతులకు ఊరట లభించింది. పత్తి కొనుగోళ్లకు ఈ నెల 27 వరకు అవకాశం కల్పించినట్లుశనివారం సీసీఐ అధికారులు తెలిపారు. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలంటూ రైతులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, అధికారులకు వినతి పత్రాలు అందజేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు..

## ఈ నెల 23 నుండి ప్రజావాణి యధాతధం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23 నుండి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి నిలిపివేసిన సంగతి తెలిసిందే.



## భూముల రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- తహసిల్దార్ కనకా యాదవరావు**

**దస్తురాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మండలంలోని రేవోజీపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి భూముల రీసర్వేపై తహసిల్దార్ కనకా యాదవరావు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూముల రీసర్వే ద్వారా దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని, భూ రికార్డులన్నీ డిజిటలైజేషన్ చేయబడతాయని తెలిపారు. గ్రామానికి సంబంధించి పాత మ్యాపులు అందుబాటులో లేనందున, అత్యాధునిక సాంకేతికతతో నూతన మ్యాపులు తయారు చేసేందుకు ఈ సర్వే ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, సర్వే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల మహేష్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆర్ఐ అర్రి, సర్వేయర్ ప్రవీణ్ కుమార్, జీపీవో వెంకట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ

**సారంగాపూర్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనలో భాగంగా, వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు శనివారం సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు పరికిపండ్ల స్వదేశ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో గల్ఫ్ బాధితుల సాధక బాధకాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. గల్ఫ్ దేశాల నుండి తిరిగి వచ్చిన వారు, ప్రస్తుతం అక్కడ ఉన్న వారి కుటుంబాల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నరేష్ రెడ్డి, శ్రీనివాసరావు, పలువురు ప్రొఫెసర్లు, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపిడిఓ లక్ష్మీకాంత్, స్థానిక సర్పంచ్ కోనేరు భూమన్న, ప్రజా ప్రతినిధులు, గల్ఫ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.